
బొల్లారం : కారు గుర్తుకే ఓటేయాలని కోరుతున్న గూడెం యాదమ్మ, నాయకులు చంద్రారెడ్డి


జిన్నారం : కాంగ్రెస్, బీజేపీ నాయకులకు బీఆర్‌ఎస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే


అమీన్‌పూర్ : పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

# మ్యానిఫెస్టోను ప్రజలు స్వాగతిస్తున్నారు

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ**
- **గాంధీనగర్, బీరప్ప బస్తీ, శ్రీరామ్‌నగర్‌లో జోరుగా ఇంటింటికీ ప్రచారం**



బొల్లారం, నవంబర్ 8 : ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలు స్వాగతిస్తున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ అన్నారు. బుధవారం బొల్లారం మున్సిపాలిటీలోని గాంధీనగర్, బీరప్ప బస్తీ, శ్రీరామ్‌నగర్ కాలనీల్లో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆమె ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకూ వెళ్లి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు, బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్‌శాఖ అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, కౌన్సిలర్లు నిహారిక, చంద్రయ్య, గోపాలమ్మ, కార్మిక నాయకులు వరప్రసాద్‌రెడ్డి, మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్ వెంటే యువత**

అమీన్‌పూర్, నవంబర్ 8 : సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి యువత బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్‌లోని 20వ వార్డు సాయిభగవాన్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాలనీకి చెందిన యువకులు భారీ సంఖ్యలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు బోయిని బాలమణీబాలరాజు, కల్పన ఉపేందర్ రెడ్డి, కవితాశ్రీనివాస్‌రెడ్డి, ఆలయ చైర్మన్ తులసిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, యూనుస్, ప్రజాప్రతినిధు లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


**బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు**

జిన్నారం, నవంబర్ 8 : మండలంలోని ఊట్ల, దాదిగూడ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. బీజేపీ దళిత మోర్చా మండల అధ్యక్షుడు సాయికుమార్, కాంగ్రెస్ నాయకుడు శ్రీకాంత్‌తో పాటు మీసాల దిలీప్, విక్రమ్, దాదిభాస్కర్, రేవంత్‌కుమార్, వడ్డెపల్లి రాజు బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు వెంకటేశంగౌడ్, వైస్ ఎంపీపీ గంగుర మేశ్, పార్టీ మండలాధ్యక్షుడు రాజేశ్, ఊట్ల సర్పంచ్ ఆంజనేయులు, గడ్డపోతారం సర్పంచ్ ప్రకాశ్‌చారి, అండూరు సర్పంచ్ ఖదీర్, జంగంపేట సర్పంచ్ వెంకటయ్య, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఇంతియాజ్, మాజీ సర్పంచ్ జింకల శివరాజ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

**సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే వడ్డెరుల అభివృద్ధి**


రామచంద్రాపురం, నవంబర్ 8: సీఎం కేసీఆర్ నాయక త్వంలోనే వడ్డెరల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం రామచంద్రాపురం డివిజన్‌లోని ఎస్‌ఎన్ కాలనీలో ఏర్పాటు చేసిన వడ్డెరల ఆత్మీయ సదస్సులో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని వడ్డెర సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వడ్డెరల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో అన్ని కులాలకు సమాన ప్రాధాన్యత లభిస్తున్నదన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ వడ్డెర కులస్తులకు అన్ని రకాలుగా అండగా నిలుస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కే సత్యనారాయణ, కార్పొరేటర్లు పుష్పానగేశ్, సింధూఆదర్శ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్‌లు అంజయ్య, శంకర్‌యాదవ్, బీఆర్‌ఎస్ సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.


రామచంద్రాపురం : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి


జిన్నారం : కాంగ్రెస్ యువత నాయకులకు గులాబీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి

## అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌లోకి..

నాగల్‌గిద్ద. నవంబర్ 8: మండలంలోని కరస్ గుత్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ హుల్గె, జహీరాజ్, హులెప్ప కాంగ్రెస్‌కు రాజీనామా చేసి పార్టీ అధ్యక్షుడు సుభాష్ పటేల్ ఆధ్వర్యంలో బుధువారం బీఆర్‌ఎస్‌లో చేరారు. చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆకర్శితులై పార్టీ లో చేరుతున్నామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివరాజ్ పాటిల్, బీఆర్‌ఎస్ కార్యదర్శి దత్తుయాదవ్, మాజీ సర్పంచ్ అశోక్‌రావుపాటిల్, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, అంబెద్కర్ సంఘం అధ్యక్షుడు, గణపతి, నాయకులు ఉన్నారు.



## టీబీ వ్యాధికి వైద్యం అందుబాటులో

రామచంద్రాపురం, నవంబర్ 8 : టీబీ వ్యాధికి వైద్య చికిత్స ఉందని వైద్య నిపుణులు అన్నారు. బుధవారం రామచంద్రాపురం డివిజన్‌లోని ఇందిరానగర్ బస్తీ దవాఖానలో ఉచిత టీబీ వ్యాధి గుర్తింపు ఎక్స్‌రే పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. పెరుగు శ్రీధర్‌యాదవ్, తెల్లాపూర్ యాదవ సంఘం అధ్యక్షుల సహాయంతో ఈ ఆరోగ్య పరీక్షలు చేశారు. టీబీ అలెర్ట్ ఇండియా, సంగారెడ్డి జిల్లా క్షయవ్యాధి నివారణ సంస్థ సంయుక్తంగా ఈ పరీక్షలు జరిపారు. దాదాపు వందమందికి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ శ్యామ్ మాట్లాడుతూ క్షయ వ్యాధిని పరీక్షల ద్వారా నిర్ధారిస్తామన్నారు. ఇప్పుడు టీబీ వ్యాధిని నివారించేందుకు నాణ్యమైన మందులు, వైద్య చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. టీబీ వ్యాధి ప్రాథమిక లక్షణాలుంటే తక్షణం స్థానిక బస్తీ దవాఖానల్లో వెళ్లి కలువాలన్నారు. ఈ వ్యాధి ఒకరి నుంచి ఇంకోకరికి వేగంగా వ్యాప్తి చెందుతుందన్నారు. ఆరోగ్యకర దుష్పరిమాణాలు వస్తాయని హెచ్చరించారు. కార్యక్రమంలో పురుషోత్తం, కృష్ణ, అశోక్, రాగం దేవేందర్‌యాదవ్, భానూరి రాజారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పద్మ, సవిత పాల్గొన్నారు.


జిన్నారం : పటాన్‌చెరులో ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్తున్న జిన్నారం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

## ఆత్మీయ సమ్మేళనానికి తరలిన శ్రేణులు

జిన్నారం/గుమ్మడిదల, నవంబర్ 8 : పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి జిన్నారం మండల బీఆర్‌ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పటాన్‌చెరుకు తరలివెళ్లారు. బుధవారం మండల కేంద్రం నుంచి మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌కు జయహో కేసీఆర్, జై జీఎంఆర్ అంటూ నినాదాలు చేస్తు గులాబీ దండుగా కదిలి వెళ్లారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహరెడ్డి, బ్రహ్మేందర్‌గౌడ్, రమేశ్, మల్లేశ్, నిఖిల్‌గౌడ్, మోహన్, భిక్షపతి, గోపి, భరత్‌గౌడ్, రాము, ప్రవీణ్, బాల్‌రాజ్, గణేశ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**నేడు నామినేషన్‌కు గులాబీ శ్రేణులు తరలిరావాలి**

పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, శాసనసభ్యుడు గూడెం మహిపాల్‌రెడ్డి నామినేషన్ శుక్రవారం సమర్పించనున్నట్లు మండల అధ్యక్షుడు మహ్మద్‌హుస్సేన్ తెలిపారు. ఈ నామినేషన్ కోసం మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు, అభిమానులు, మహిళా సంఘాలు, వివిధ అనుబంధ సంఘాల, ప్రజలు అధిక సంఖ్యలో రావాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం 7 గంటలకు గుమ్మడిదల టోల్ ప్లాజా నుంచి తరలి వెళ్లనున్నట్లు తెలిపారు. అభిమానులు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

**బీఆర్‌ఎస్ వైపు మహిళ శక్తి : ఎంపీపీ సద్దిప్రవీణారెడ్డి**

బీఆర్‌ఎస్‌వైపు మహిళశక్తి ఉందని ఎంపీపీ అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనంలో గుమ్మడిదల ఎంపీపీ సద్దిప్రవీణారెడ్డి మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనలో మహిళమణులకు ఉపాధితో పాటు వారికి సముచితస్థానం కల్పించి మహిళలకు పెద్దపీట వేశారని ఆమె అన్నారు. బంగారు తెలంగాణగా రూపుదిద్దుకుంటున్న రాష్ట్రాన్ని మరోమారు కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా చూడాలని మహిళలు ఎదురుచూస్తున్నారన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని గెలిపించడానికి మహిళమణులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తారని ఆశీస్తున్నట్లు ఆమె తెలిపారు. మహిళమణులందరూ ఏకమై ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి విజయమందించాలని కోరారు.


గుమ్మడిదల : ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్లిన బీఆర్‌ఎస్ శ్రేణులు


పటాన్‌చెరులో ఆత్మీయసమ్మేళనంలో మాట్లాడుతున్న గుమ్మడిదల ఎంపీపీ సద్ది ప్రవీణారెడ్డి

## పోచారం కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 8 : పటాన్‌చెరు మండలం పోచారంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంలో విఫలం చెందిన పంచాయతీ కార్యదర్శి సంగీతను కలెక్టర్ శరత్ బుధవారం సస్పెండ్ చేశారు. పోచారం పంచాయతీలో సర్వేనెంబర్ 62లోని ప్రభు త్వ భూమి, నక్కవాగు బఫర్‌జోన్‌లో జరిగిన అక్రమ కట్టడాలను అరికట్టడంలో నిర్లక్ష్యం చేసినందుకు కార్యదర్శిపై కలెక్టర్ చర్యలకు ఉపక్రమించారు. సర్వే చేసి ప్రభుత్వ భూమి తోపాటు నక్కవాగు బఫర్ జోన్‌లో హద్దులు నిర్ణయించాలని ఆర్డీవో, ఇరిగేషన్ డిప్యూటీ ఈఈని ఆదేశించారు. అక్రమ నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చి, పంచాయతీరాజ్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోచారం పంచాయతీని కలెక్టర్ ఆదేశించారు.